### రూ.లక్ష నగదు పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

నిజాంసాగర్, నవంబర్ 17: మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తా సమీపంలో హైవేపై ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టు వద్ద శుక్రవారం ఓ కారులో లక్ష రూపాయల నగదును పట్టుకున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు ప్రయాణిస్తున్న ఓ కారులో నగదు లభించిందని అన్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో జిల్లా ట్రెజరీ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఏఎస్సై రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

### జుక్కల్‌లో మద్యం బాటిళ్లు..



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

నిజాంసాగర్, నవంబర్17: జుక్కల్ మండలంలోని పెద్దఏడ్గి గ్రామ రహదారి మీదుగా బైకుపై తీసుకెళ్తున్న మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ ఎస్సై అభిశేఖర్ తెలిపారు. పెద్ద ఏడ్గికి చెందిన తుకారాం బైకుపై 10.62లీటర్ల మద్యం తీసుకెళ్తుండగా పట్టుకున్నామని అన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది నవీన్‌రెడ్డి, పరశురాం, పెంటయ్య, ప్రేమలత, అనిత తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి చేరికలు



సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వొడ్డేపల్లి బెస్త కులస్తులు

నిజాంసాగర్, నవంబర్17: మండలంలోని వొడ్డేపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 బెస్త కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. షిండేకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో వొడ్డేపల్లి మాజీ సర్పంచ్ రేఖా రాములు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోరేమియా, ఎల్లయ్య పాల్గొన్నారు.

### పెద్దకొడప్‌గల్ మండలంలో..



ఎంపీపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వడ్లం గ్రామస్తులు

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 17: మండలంలోని చిన్నదేవీసింగ్ తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సకారాం నాయక్, వడ్లం గ్రామానికి చెందిన పది మంది ఎంపీపీ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు జాఫర్‌షా, సీనియర్ నాయకులు మారుతి, చందర్‌నాయక్, సతెల్లి నాయక్, మల్లుగౌండ, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటు వేయండి

- సుగ్గికి వచ్చిన వారిని నమ్మొద్దు
- నేను ఇక్కడే పుట్టి.. ఇక్కడే పెరిగా..
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- మద్నూర్ మండలంలో జోరుగా ప్రచారం



తడిహిప్పర్గలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

మద్నూర్, నవంబర్ 17: జుక్కల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్‌షిండే ప్రచారంలో దుసుకుపోతున్నారు. గ్రామగ్రామాన ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలుకుతున్నారు. మహిళలు నుదుట తిలకం దిద్ది, హారతులు ఇస్తున్నారు. మండలంలోని పెద్ద ఎక్లారా, తడిహిప్పర్గ, ఖరగ్, మేనూర్, లచ్చన్, అవల్‌గావ్ గ్రామాల్లో శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల వేళ ఆగం కావొద్దని.. ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నాన్‌లోకల్ అభ్యర్థులకు టికెట్లు ఇచ్చాయని, తాను మాత్రం ఇక్కడే పుట్టి, మీ మధ్యనే పెరిగానని అన్నారు. ప్రజలకు సేవ చేయడానికే ఇంజినీర్ ఉద్యోగాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. లోకల్ అయినందుకు సీఎం కేసీఆర్ తనకు మూడోసారి అవకాశం ఇచ్చారని, తాను చేసిన అభివృద్ధిని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీలు నాన్‌లోకల్ అభ్యర్థులకు టికెట్లు ఇచ్చి, ఇక్కడి వారిని అవమానించారని, వారికి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని పిలుపునిచ్చారు. తాను బిచ్కుందలోనే ఉంటానని, ఆపదలో అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. సుగ్గికి వచ్చే నాయకులను నమ్మొద్దని సూచించారు. ఆలోచించి ఓటు వేయాలని, పదేండ్ల క్రితం జుక్కల్ నియోజకవర్గం ఎట్లా ఉండే..? ఇప్పుడు ఎట్లా మారిందని ప్రజలను అడిగారు. అన్ని రకాల పింఛన్లను దశలవారీగా పెంచుతామని, రైతుబంధు కూడా 15వేలకు తాము అధికారంలోకి వచ్చిన అనంతరం పెరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్‌ను కూడా రూ.400కు అందజేస్తామని, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. తనను గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

***బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..***

ఈ సందర్భంగా పెద్ద ఎక్లారా, మేనూర్ గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే షిండే గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రాంపటేల్, జడ్పీటీసీ అనిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బన్సీపటేల్, సొసైటీ చైర్మన్ శ్రీనూపటేల్, సర్పంచుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దరాస్ సురేశ్, గఫార్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, సొసైటీ మాజీ చైర్మన్లు పాకల విజయ్‌కుమార్, పండిత్‌రావు పటేల్, నాయకులు బాబూపటేల్, పాండురంగ్‌పటేల్, సుధాకర్‌పటేల్, గోవింద్, కృష్ణాగౌడ్, నర్సింహులుగౌడ్, రాజు, నాగేశ్, సుధీర్, తులసీరాం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పెద్ద ఎక్లారా యువకుడు



తిమ్మానగర్ ఎస్సీవాడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## హన్మంత్‌షిండేను గెలిపించాలని ప్రచారం

పిట్లం, నవంబర్ 17: జుక్కల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌షిండేను గెలిపించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని ఓటర్లను కోరుతున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు.

పిట్లం మండలంలోని తిమ్మానగర్, మార్దండ గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు మద్దెల నవీన్, గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే

## నిజాంసాగర్ మండలం మరింత అభివృద్ధి

**జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు**



సింగీతంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నిజాంసాగర్, నవంబర్ 17: బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే మండలం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తుందని జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. మండలంలోని తెల్గాపూర్, సింగీతం, శేర్కాన్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. అనంతరం సింగీతం గ్రామంలో బీజేపీకి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జడ్పీ మాజీ చైర్మన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. శేర్కాన్‌పల్లిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి షిండేను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, నాయకులు, సర్పంచులు నారాయణ, లావణ్యా శ్రీధర్‌రెడ్డి, శైలజా నారాయణ, శంకర్‌రెడ్డి, కిష్టారెడ్డి, లక్ష్మీనారాయణ, లక్ష్మారెడ్డి, చందర్, రెడ్యానాయక్, రాంచందర్, రాములు, నర్సింహులు, హరీన్, రాజు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**డాక్యుమెంట్ పోయినది**

చిల్క గణేశ్ తండ్రి చిల్క గంగారాం, ని॥ ఇ.నెం.3-3-307/1 & 3-3-307/2, గాయత్రినగర్, నిజామాబాద్. నా యొక్క ఒరిజినల్ రిజిస్ట్రేషన్ లింకు డాక్యుమెంట్ నెం. 2496/2006, 2497/2006 గలది. గాయత్రినగర్ నుండి వినాయక్‌నగర్‌కు బైక్ పై వెళ్ళుచుండగా పోయినది. దొరికినవారు సంప్రదించగలరు.

Cell:9642552424

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

**కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును**

★ నిజామాబాద్ కంఠేశ్వర్ రోడ్ ధనలక్ష్మి బ్యాంక్ బిల్డింగ్ 1st ఫ్లోర్‌లో 2000 Sft. 2nd ఫ్లోర్‌లో 1000 Sft. కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 98483 45050

NTZ-318488

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.